ఆంధ్రభూమి

# మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్ సదస్సుకు అనూహ్య స్పందన

తిరుపతి, జూన్ 20: విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించాలన్న మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అవగాహన కోసం మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్ బుధవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు వారి తల్లితండ్రులు హాజరయ్యారు. బెలారుస్ దేశంలో ప్రఖ్యాత గవర్నమెంట్ యూనివర్శిటీ గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీ వైస్ డీన్ ఇహార్ పాల్చెస్కో విద్యార్థులు వారి తల్లితండ్రులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. వైద్య విద్య నేర్పడంలో ఐదారు దశాబ్దాల అనుభవంగల బెలారుస్ మెడికల్ యూనివర్శిటీలో ఇంగ్లీష్ మీడియంలో వైద్య విద్య బోధనలో తమ ప్రత్యేకతలు చాటుకుంటోందన్నారు. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో




మెడికో అబ్రాడ్ కన్సల్టెన్స్ ఆధ్వర్యంలో తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన సదస్సులో విదేశీ వైద్యవిద్యపై ప్రసంగిస్తున్న మేనేజింగ్ పార్టనర్ వి.రాజారాం, రుయా అభివృద్ధి కమిటీ కన్వీనర్ చినబాబు

ఆర్థిక సహాయం, సకల సదుపాయాలు అందుతుండటం వల్ల అత్యాధునిక వైద్య పరికరాలు, లేబొరేటరీలు, హాస్పిటల్స్ కలిగి ఉందన్నారు. విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలను అందుబాటులోకి తెవడం జరిగిందన్నారు. ఇక్కడ యూరోపియన్ డిగ్రీ, స్టాండర్డ్స్‌లో విద్యా బోధన ఉంటుందన్నారు. భద్రత విషయంలోను, విదేశీ విద్యార్థుల వసతి సౌకర్యాల విషయంలోను సంతృప్తికరమైన వాతావరణం ఉండటం చేత ఎందరో విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇక్కడ ఐదు క్యాంపస్ బిల్డింగ్‌లు, 38 వైద్య విద్య విభాగాలు, 26 స్పెషాలిటీలు, 370కి పైగా ప్రొఫెసర్లు, లెక్చరర్లు ఉన్నారన్నారు. ప్రాక్టికల్స్‌కు 5వేల బెడ్స్ సామర్థ్యంతో 18 క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీ, సెంట్రల్ రీసెర్చ్ లేబొరేటరీస్‌తో ఆధునిక పరికరాలు, సౌకర్యాలతో ఉన్నత ప్రమాణాల వైద్య విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్ మేనేజింగ్ పార్ట్నర్ వి.రాజారామ్, డైరెక్టర్ లావణ్య, తిరుపతి రుయా హాస్పిటల్ కమిటీసభ్యులు ఎన్.చిన్నబాబు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ వి.ఆర్ రామ్, ఎస్వీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్‌కుమార్, ఎస్వీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ డి.హిమాచలం తదితరులు పాల్గొన్నారు.

**Page No:- 4, Date: 21/06/2018,**
**Thursday, Chittoor Edition**